క్లుప్తంగా

రైతులకు న్యాయం చేస్తాం

మాజీ ఎమ్మెల్యే కేఎల్లార్



కేఎల్లార్‌ను కలిసిన మీర్‌ఖాన్‌పేట రైతులు

కందుకూరు: ఫార్మాసిటీలో భూములు కోల్పోయిన రైతులకు న్యాయం జరిగేలా చూస్తామని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కేఎల్లార్ హామీ ఇచ్చారు. సోమవారం మండల పరిధిలోని మీర్‌ఖాన్‌పేట రెవెన్యూ సర్వే నంబర్ 112లో భూములు కోల్పోయిన రైతులు ఆయన్ని కలిసి తమ సమస్య వివరించారు. మొత్తం ఆ సర్వే నంబర్‌లో 844 ఎకరాల భూమిని టీజీఐఐసీ తీసుకుందని, 86 ఎకరాలకు ఇంకా పరిహారం ఇవ్వలేదని ఆయన దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రెవెన్యూ అధికారులతో మాట్లాడి భూములు కోల్పోయిన రైతులందరికి పరిహారంతో పాటు ప్లాట్లను కేటాయించేలా చొరవ తీసుకుంటామన్నారు. స్థానికులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు బొక్క జంగారెడ్డి, ఏనుగు జంగారెడ్డి, కృష్ణనాయక్, అందుగుల సత్యనారాయణ, కె.మధన్‌పాల్‌రెడ్డి, డి.నర్సింహ, బి.బాల్‌రాజ్, పి.శంకర్, జంగయ్య, డి.విష్ణు తదితరులు పాల్గొన్నారు.

క్రీస్తు బోధనలు సమాజానికి మార్గదర్శకం

మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్



కాంగ్రెస్ పార్టీ కార్యాలంలో కేక్ కట్ చేస్తున్న కేఎల్ఆర్ తదితరులు

తుక్కుగూడ: క్రీస్తు బోధనలు సమాజానికి మార్గదర్శకమని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జి కేఎల్ఆర్ అన్నారు. సోమవారం మున్సిపల్ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేట్ కట్ చేసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం కేఎల్ఆర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అన్ని కులమతాలను సమానంగా చూస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో రఘుపతి, ఇజ్రాయల్, సాయిల్, సమత, అరుణజ్యోతి, పాస్టర్లు, కాంగ్రెస్ శ్రేణులు, క్రైస్తవ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

కందుకూరువాసికి 'లయన్స్' లీడర్‌షిప్ మెడల్



ప్రెసిడెంట్ మెడల్ అందుకుంటున్న డాక్టర్ మహేంద్రకుమార్‌రెడ్డి

కందుకూరు: కందుకూరుకు చెందిన లయన్స్ క్లబ్ జిల్లా వైస్ గవర్నర్ డాక్టర్ జి.మహేంద్రకుమార్‌రెడ్డి ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ లీడర్ షిప్ మెడల్ అందుకున్నారు. హైదరాబాద్ నోవాటెల్ హోటల్‌లో 17 దేశాల ఇస్మామీ లయన్స్ ఫోరం సమావేశాలను లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఫెబ్రీషియో, ఇంటర్నేషనల్ ఫొండేషన్ చైర్‌పర్సన్ డాక్టర్ పాటిహిల్స్, ఇంటర్నేషనల్ ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ ఏపీ సింగ్‌ల సమక్షంలో నిర్వహించారు. కాగా ఆదివారం రాత్రి లయన్స్‌క్లబ్ తరఫున గ్రామాల్లో, జిల్లా వ్యాప్తంగా విరివిగా సేవలందిస్తున్న మహేంద్రకుమార్‌రెడ్డికి లయన్స్‌క్లబ్ అత్యుత్తమ పురస్కారమైన ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ లీడర్‌షిప్ మెడల్‌ను అందజేశారు. ఈ సందర్భంగా మహేంద్రకుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. తనకు ఈ అవార్డు రావడం ఎంతో సంతోషంతో పాటు బాధ్యతను మరింత పెంచినట్లయిందన్నారు. తనకు సహకరిస్తున్న వారందరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ కందుకూరు అధ్యక్షుడు ఎస్.విఠల్‌రెడ్డి, జిల్లా అదనపు కార్యదర్శి తాళ్ల అంజయ్య, మాజీ అధ్యక్షులు భీంరెడ్డి, రాంరెడ్డి, దీపారెడ్డి తదితరులు పాల్గొని ఆయనకు అభినందనలు తెలిపారు.

హరిత కుంభమేళాగా మారుద్దాం

వనస్థలిపురం: ప్రయాగ కుంభమేళాను హరిత కుంభమేళాను చేద్దాం, మన జీవ నదులను కాలుష్యం బారి నుంచి కాపాడుకుందాం అంటూ ఆర్ఎస్ఎస్ దిల్‌సుఖ్‌నగర్ విభాగ్ ఆధ్వర్యంలో వనస్థలిపురంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. జనవరి 13 నుంచి త్రివేణి సంగమం ఐన ప్రయాగలో జరగనున్న కుంభమేళాకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం సేకరించిన స్టీల్ ప్లేట్లు, బట్ట సంచులను ప్రదర్శిస్తూ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. మేళాలో పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ కవర్లు, ప్లేట్లు, క్యారీ బ్యాగులకు బదులుగా స్టీల్ ప్లేట్లు, బట్ట సంచులు వాడాలని సూచించారు.

వామ్మో.. వానరాలు!

మున్సిపాలిటీ వ్యాప్తంగా కోతుల బెడద

- అవస్థలు పడుతున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు



తుక్కుగూడలో ఓ నివాసం మీద కోతుల గుంపు

తుక్కుగూడ: తుక్కుగూడ మున్సిపాలిటీలో కోతుల బెడద రోజు రోజుకు పెరిగిపోతుంది. ఏ వీధిలో చూసిన వానరాలు గుంపులుగా దర్శనమిస్తున్నాయి. రాత్రి పగలు అనే తేడా లేకుండా రోడ్లపై స్వైర విహారం చేస్తున్నాయి. పుర పరిధిలోని తుక్కుగూడ, మంఖాల్, రావిర్యాల, సర్దార్‌నగర్, దేవేందర్‌నగర్‌కాలనీ తదితర ప్రాంతాల్లో వేయికి పైగా కోతులు ఉన్నట్లు సమాచారం. ఇళ్ల పీకి పందిరేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

భౌతిక దాడులు

పుర వ్యాప్తంగా ఉన్న కోతులు ఆహారం కోసం గృహాలు, వాణిజ్య కేంద్రాల వద్ద నిత్యం సంచరిస్తున్నాయి. ఇంట్లో ఉన్న పండ్ల, కూరగాయల మొక్కలతో పాటు అనేక వస్తువులను ధ్వంసం చేస్తున్నాయి. ఆహారం కోసం మహిళలు, చిన్నారులు, వృద్ధులపై భౌతిక దాడులు చేస్తున్నాయి. నిత్యం వందల సంఖ్యలో కోతులు నివాసాల మధ్య సంచారం చేయడంతో ప్రజలు భయందోళనలకు గురవుతున్నారు. ఇటీవల తుక్కుగూడ మున్సిపాలిటీ కేంద్రంలో ఓ కోతి వ్యాపారిపై దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డారు. రోడ్ల మీద ద్విచక్ర వాహన దారులకు అడ్డు రావడంతో ప్రమాదాలకు గురైన ఉదంతాలు అనేకం ఉన్నాయి.

గతంలో ఘనం

గతంలో మున్సిపాలిటీలో నెలకొన్న కోతుల సమస్యలను పరిష్కరించడానికి అధికారులు చర్యలు తీసుకున్నారు. వాటిని పట్టించి శ్రీశైలం ఫారెస్టుకు తరలించారు. గత కొద్ది రోజుల నుంచి మున్సిపల్ అధికారులు తగు చర్యలు తీసుకోకపోవడంతో వాటి సంఖ్య రోజు రోజుకు పెరుగుతోంది. ఇప్పటికైనా మున్సిపల్ పాలక మండలి సభ్యులు స్పందించి వాటిని కట్టడి చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం



తుక్కుగూడలో కోతుల సమస్య చాలా తీవ్రంగా ఉంది. అవి రాత్రి పగలు అనే తేడా లేకుండా ఇళ్ల పైకి వస్తున్నాయి. ఆహారం కోసం ఇంట్లో ఉన్న చెట్లు, ఇతర వస్తువులను ధ్వంసం చేస్తున్నాయి. వీటితో చాలా ఇబ్బందులు పడుతున్నాం.

– ఎం.చంద్రశేఖర్‌రెడ్డి, తుక్కుగూడ

చర్యలు తీసుకోవాలి



నిత్యం వానరాల సంఖ్య పెరుగుతుంది. మున్సిపాలిటీ పరిధిలో ఏ వీధిలో చూసిన కోతులు గుంపులు స్వైర విహారం చేస్తున్నాయి. అధికారులు స్పందించి వాటిని అటవీ ప్రాంతానికి తరలించేలా చర్యలు తీసుకోవాలి.

– తాళ్ల అశోక్‌గౌడ్, సర్దార్‌నగర్



పనులు ప్రారంభిస్తున్న మేయర్

పనుల్లో నాణ్యత పాటించాలి

బడంగ్‌పేట్ మేయర్ పారిజాత

బడంగ్‌పేట్: కార్పొరేషన్ పరిధి అల్మాస్‌గూడలోని 24వ డివిజన్ ఏఆర్‌సీఆర్ కాలనీలో సోమవారం కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి హాజరై పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. పనుల్లో నాణ్యత పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రామిడి రాంరెడ్డి, గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయపల్లి గోవర్దన్‌రెడ్డి, డీఈఈ నర్సింహరాజు, నాయకులు రవికాంత్‌రెడ్డి, ఏదుళ్ల ప్రతాప్‌రెడ్డి, రంజిత్‌రెడ్డి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు శుభాకాంక్షలు

కార్పొరేషన్ కేంద్రంలోని శ్రీగాయత్రి స్కూల్ వార్షికోత్సవం, సెమీ క్రిస్మస్ వేడుకలను సోమవారం ప్రజాభవన్‌లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మేయర్ పారిజాత ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేశారు. విద్యార్థులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి. కార్యక్రమంలో గాయత్రి స్కూల్ చైర్మన్ వేల్పు విజయ, ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ ప్రసాద్, ప్రిన్సిపాల్ సామ వినిత్‌రెడ్డి, డైరెక్టర్ అనూష, నాయకులు రాళ్లగూడం శ్రీనివాస్‌రెడ్డి, ఎ.ప్రతాప్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లక్ష్యసాధనకు కృషి చేయాలి



విద్యార్థుల నృత్యప్రదర్శన

బడంగ్‌పేట్: కార్పొరేషన్ పరిధిలోని 30వ డివిజన్‌లోని మౌంట్ కార్మెల్ గ్లోబల్ స్కూల్‌లో రెండు రోజుల పాటు సంస్కృతి ద కల్చరల్ ఫెస్ట్ పేరుతో వార్షికోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎయిర్ కమాండర్ టీమ్ లీడర్(డీఆర్‌డీవో) అలోక్ భయన, ఫిలిం ప్రేమ్ యాక్టర్, డైరెక్టర్ కేవీ ప్రదీప్ హాజరయ్యారు. ఆదివారం ముగింపు వేడుకల సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని సాధనకు కృషి చేయాలన్నారు. నాటక, నృత్య ప్రదర్శనలో ఆకట్టుకున్న చిన్నారులకు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు, ప్రిన్సిపాల్ తార, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు



తుక్కుగూడ: కేఎల్లార్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న బీఆర్ఎస్ నేతలు

తుక్కుగూడ: తుక్కుగూడ మున్సిపాలిటీ బీఆర్ఎస్ లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి శివకుమార్ సోమవారం కాంగ్రెస్ పార్టీలో మాజీ ఎమ్మెల్యే, ఆపార్టీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి కేఎల్లార్ సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజా సంక్షేమం కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరానన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, చిన్నారెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేఎల్లార్ సమక్షంలో..

బడంగ్‌పేట్: కార్పొరేషన్ పరిధిలోని అల్మాస్‌గూడకు చెందిన సీనియర్ నాయకుడు చప్పిడి రాజిరెడ్డి సోమవారం కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి(కేఎల్లార్) సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేఎల్లార్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కేఎల్లార్ సూచించారు. పార్టీ ఎప్పుడూ అండగా ఉండి పోత్రహిస్తుందన్నారు.



బడంగ్‌పేట్: రాజిరెడ్డికి కండువా కప్పుతున్న కేఎల్లార్

మెరుగైన వైద్య సేవలు అందించాలి

పీవైఎల్ మండల కార్యదర్శి భీమేశ్



బాలాపూర్ ఆస్పత్రిలో వైద్య సేవలపై ఆరా తీస్తున్న పీవైఎల్ నాయకులు

మీర్‌పేట: ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని పీవైఎల్ (ప్రోగ్రెసివ్ యూత్ లీగ్) బాలాపూర్ మండల కార్యదర్శి కొల్లూర్ భీమేశ్ కోరారు. పీవైఎల్ సర్వేలో భాగంగా సోమవారం ఆయన మీర్‌పేటలోని బాలాపూర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆస్పత్రిలోని వైద్యులు, సిబ్బంది అంతా డిప్యూటేషన్‌పై పనిచేస్తున్న వారేనని, వైద్యశాఖ శాశ్వత ఉద్యోగులను నియమించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే ప్రజలకు సరైన వైద్యం అందిస్తే కార్పొరేట్ దోపిడీని అరికట్టవచ్చని తెలిపారు. ముఖ్యంగా ఆస్పత్రికి వచ్చే వారికి అందుబాటులో అన్ని వైద్య సేవలు, మందులు ఉండేలా చూడాలని, ఎప్పటికప్పుడు పరిశుభ్రత పాటించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. వైద్యశాఖల్లోని సమస్యలపై త్వరలోనే ఉన్నతాధికారులను కలిసి వినతిపత్రం అందజేస్తామన్నారు.

ప్రైవేటు విద్యాసంస్థల దోపిడీని కట్టడి చేయండి

హస్తినాపురం: రాష్ట్రంలోని ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజుల దోపిడీని కట్టడి చేయాలని కార్పొరేట్ విద్యా నియంత్రణ జేఏసీ చైర్మన్ చెన్నోజు శ్రీనివాసులు అన్నారు. సోమవారం విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళీ, కమిషన్ సభ్యులు పి.ఎల్. విశ్వేశ్వరరావును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ. విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్న కార్పొరేటర్ విద్యాసంస్థలపై చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలు శిథిలావస్థలో ఉన్నాయని, గత నెలలో హయత్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో గేటు విరిగి బాలుడు చనిపోవడం జరిగిందని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని వినతిపత్రంలో కోరారు.

నేడు డయల్ యువర్ డీఎం

మహేశ్వరం: ప్రయాణికుల సమస్యల పరిష్కరించేందుకు మంగళవారం డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మహేశ్వరం ఆర్టీసీ డిపో మేనేజర్ లక్ష్మీసుధ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి ఒంటి గంట వరకు 9154298784 నంబర్‌కు ఫోన్ చేసి తగు సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

మీర్‌పేట: మరమ్మతుల కారణంగా మంగళవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని మీర్‌పేట ఏఈ బాలాగౌడ్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. 11కేవీ జనార్దన్‌రెడ్డి ఫీడర్ పరిధిలోని భూపేష్‌గుప్తానగర్, గాయత్రి నగర్, శ్రీధర్‌కాలనీ, వివేక్‌నగర్, వెంకటేశ్వర కాలనీ, హనుమాన్ నగర్. 11ఏవీ నందిహిల్స్ ఫీడర్ పరిధిలోని టీచర్స్‌కాలనీ, నాగార్జున హిల్స్. వెంకటేశ్వర హిల్స్, చైతన్యహిల్స్, నందిహిల్స్ రోడ్ నెం–1 నుంచి 22, ప్రశాంతిహిల్స్‌లో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు. 11కేవీ కేశవరెడ్డి ఫీడర్ పరిధిలోని టీఎస్ఆర్‌నగర్ ప్రశాంతి హిల్స్, రోడ్ నెం –1,2, రాఘవేంద్రనగర్, మీర్‌పేట పోస్టాఫీస్, మీర్‌పేట పోలీస్‌స్టేషన్, సీతాహోమ్స్‌లో మధ్యాహ్న ం 12.30 నుంచి 1.30 గంట వరకు. 11కేవీ లలితానగర్ ఫీడర్ పరిధిలోని గాయత్రిహోమ్స్, గాయత్రినగర్, సీతాహోమ్స్, జిల్లెలగూడ విలేజ్, వెంకటేశ్వర కాలనీ, మిథులానగర్, సత్యసాయినగర్, కమలానెహ్రూనగర్, డీఎస్ఆర్ నగర్‌లో మధ్యాహ్నం 12 నుంచి 3 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని వినియోగదారులు సహకరించాలని కోరారు.

ప్రజావాణిని సద్వినియోగించుకోండి

కందుకూరు ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి



ప్రజావాణిలో ఆర్డీఓకు దరఖాస్తు అందిస్తున్న నేదునూరు వాసులు

కందుకూరు: కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలని కందుకూరు ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి కోరారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం మండల కేంద్రంలోని ఆర్డీఓ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ పరిధిలోని మండలాలకు చెందిన పలువురు తమ సమస్యల పరిష్కారం కోరుతూ అర్జీలు అందించారు. కందుకూరు మండలం నేదునూరులో ప్రజాపాలనలో చేసుకున్న దరఖాస్తుల్లో దాదాపు 300 ఆన్‌లైన్‌లో నమోదు కాలేదని.. సమస్య పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులు జి.ప్రభాకర్‌రెడ్డి, ఎండీ అఫ్జల్‌బేగ్, బొర్ర సురేష్ తదితరులు వినతిపత్రం అందించారు. తమ ఉమ్మడి పట్టా భూములతో పాటు మైసమ్మ దేవాలయం భూమి 11 గుంటలను రియల్ వ్యాపారి శ్రీనివాస్‌చారి, ప్రభుత్వ ఉపాధ్యాయురాలు చంద్రకళ కలిసి ఇతరులకు రిజిస్ట్రేషన్ చేసే ప్రయత్నం చేస్తూ ఆ భూముల్లోకి తమను రానీయకుండా అడ్డుకుంటున్నారంటూ తలకొండపల్లి మండలం రాంపూర్‌కు చెందిన రాఘవాచారి, రమేష్ అర్జీ అందించారు. కందుకూరు రెవెన్యూ సర్వే నంబర్ 101లోని భూమిని సర్వే చేయించి హద్దులు నిర్ణయించాలని కోరుతూ లింగారెడ్డి అర్జీ పెట్టుకున్నారు. కాగా మొత్తం ప్రజావాణిలో 13 అర్జీలు వచ్చాయి. అందులో ఆమనగల్లు మండలం నుంచి రెండు, బాలాపూర్, కడ్తాల్, మహేశ్వరం, తలకొండపల్లి మండలాల నుంచి ఒక్కొక్కటి, కందుకూరు నుంచి 5 అర్జీలు స్వీకరించినట్లు అధికారులు తెలిపారు.

అనాథలకు చేయూత

దిల్‌సుఖ్‌నగర్: ఆర్‌కేపురం డివిజన్ చిత్రలేవుట్ కాలనీలోని అనాథ విద్యార్థి గృహ విద్యార్థులకు ఇంటర్నేషనల్ లయన్స్ డిస్ట్రిక్ట్–320సీ గవర్నర్ కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో దుప్పట్లు స్టేషనరీ, స్కూల్ బ్యాగులు తదితర సామగ్రి అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణప్రసాద్ మాట్లాడుతూ.. 1000 మంది పిల్లల సౌకర్యార్థం వివిధ సామగ్రి అందజేశామని భవిష్యత్‌లో మా సేవలను మరింతా విస్తృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శేఖర్‌రెడ్డి, సుకేందర్ రెడ్డి, మోహన్ రెడ్డి, శ్రీనివాస్ రావు, సురేష్ కుమార్, లక్ష్మి మూర్తి, శ్యామ్‌సుందర్ పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, KUMMARI SRINIVAS S/o KUMMARI YADAIAH, R/o 1-80, Ameerpet Village, Maheswaram Mandal, Ranga Reddy Dist.T.G, hereby state that my name was recorded in my passport No M4612455 as KUMMARI SEENAIAH. My actual and correct name as per aadhar card is KUMMARI SRINIVAS. Hence both names are one and same.

దశలవారీగా అభివృద్ధి పనులు

మన్సూరాబాద్: డివిజన్‌లో దశలవారీగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి అన్నారు. హయత్‌నగర్ పరిధి వీరన్నగుట్టకాలనీలో సోమవారం మార్నింగ్ వాక్‌లో స్థానికులతో మాట్లాడారు. కాలనీలో ఏర్పాటు చేసిన స్తంభాలకు వారం రోజుల్లో హైమాస్ట్ లైట్లను అమర్చేలా చర్యలు తీసుకుంటానన్నారు. రామాలయం వద్ద సీసీ రోడ్డు పనులకు ప్రణాళికలు రూపొందించామని త్వరలోనే నిధులు మంజూరు చేయిస్తానన్నారు. బస్తీ దవాఖానా వద్ద పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ, తాగునీటి పనులను త్వరలో పూర్తి చేయిస్తానని పేర్కొన్నారు.

పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి



మహేశ్వరం: రోడ్డు నిర్మాణ పనుల పరిశీలనకు వెళ్తున్న ఎమ్మెల్యే సబితారెడ్డి



మీర్‌పేట: వాటర్ ట్యాంక్ పరిశీలనకు వచ్చిన ఎమ్మెల్యేతో కాలనీవాసులు

మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితారెడ్డి

మహేశ్వరం: తుమ్మలూరు–మహేశ్వరం బీటీ డబుల్ రోడ్డుకు సంబంధించిన పెండింగ్ బిల్లులను ప్రభుత్వం మంజూరు చేసి నిర్మాణ పనులు చేపట్టాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితారెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని తుమ్మలూరు గ్రామంలో బీటీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తుమ్మలూరు– మహేశ్వరం బీటీ రోడ్డు నిర్మాణానికి కావాల్సిన నిధులు విడుదల చేయాలన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో తుమ్మలూరు– మహేశ్వరం మండల కేంద్రం వరకు బీటీ డబుల్ రోడ్డు నిర్మాణానికి రూ.14.20 కోట్లు మంజూరు చేయించానని తెలిపారు. శ్రీశైలం జాతీయ రహదారి తుమ్మలూరు గేటు నుంచి తుమ్మలూరు వరకు రోడ్డు నిర్మాణం జరిగిందని, ప్రస్తుతం తుమ్మలూరు– మహేశ్వరం వరకు రోడ్డు నిర్మాణం పెండింగ్ ఉందన్నారు. ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న నిధులను విడుదల చేసి రోడ్డు నిర్మాణ పనులు పునఃప్రారంభించి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని ఆమె సూచించారు. అనంతరం తుమ్మలూరు ప్రభుత్వ పాఠశాలను ఆమె సందర్శించి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యతతో కూడిన భోజనం అందించాలని సూచించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మంచె పాండు, వైస్ చైర్మన్ దేవరంపల్లి వెంకటేశ్వరరెడ్డి, ఎంపీడీఓ శైలజ, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

నీటి ట్యాంకుల ప్రారంభం

బడంగ్‌పేట్: ఇంటింటికి నల్లా నీరు అందించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితారెడ్డి అన్నారు. సోమవారం బడంగ్‌పేట కార్పొరేషన్ పరిధిలోని మారుతీనగర్, విశాఖనగర్–2లలో నిర్మించి మంచి నీటి రిజర్వాయర్ ట్యాంకులను ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షుడు రామిడి రాంరెడ్డి, కార్పొరేటర్లు ఏనుగు రాంరెడ్డి, ముత్యాల లలిత, బోయపల్లి దీపిక, సంరెడ్డి స్వప్న, నాయకులు వెంకట్‌రెడ్డి, కృష్ణ, తుపాన్‌రెడ్డి, పి.ఆనంద్‌రెడ్డి, కాలనీవాసులు, మహిళలు పాల్గొన్నారు.

ఫంక్షన్‌హాల్ పనుల పరిశీలన

మీర్‌పేట: మినీ ఫంక్షన్‌హాల్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి అధికారులను ఆదేశించారు. మీర్‌పేట లెనిన్‌నగర్‌లో నిర్మాణంలో ఉన్న మినీ ఫంక్షన్‌హాల్‌ను సోమవారం అధికారులు, స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. లెనిన్‌నగర్ ప్రాంతంలోని నిరుపేద ప్రజలు శుభకార్యాలు చేసుకునేందుకు వీలుగా ఫంక్షన్‌హాల్ నిర్మాణానికి శ్రీకారం చుట్టామని, కావున ప్రజలకు త్వరలో అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే అన్నారు. ఎమ్మెల్యే వెంట స్థానిక నాయకులు విజయ్, శ్రవణ్, కృష్ణ పాల్గొన్నారు. అనంతరం నందిహిల్స్‌లో 20 లక్షల లీటర్ల సామర్థ్యంతో నిర్మించిన వాటర్ ట్యాంక్‌ను ఎమ్మెల్యే సబితారెడ్డి పరిశీలించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవతో భవిష్యత్తులో నీటి సమస్య తలెత్తకుండా నియోజకవర్గంలో ట్యాంక్‌ల నిర్మాణం చేపట్టడం జరిగిందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం ఇంటింటికి నల్లా ద్వారా మంచినీరు అందించిన నాయకుడు కేసీఆర్ అని గుర్తుచేశారు. ఎమ్మెల్యే వెంట మేయర్ ఎం.దుర్గాదీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ విక్రంరెడ్డి, కమిషనర్ జ్ఞానేశ్వర్, డీఈ వెంకన్న, జలమండలి మేనేజర్ శ్రీనివాస్‌రెడ్డి, డీఈ జ్యోతి, ఏఈ ప్రమోద్‌రెడ్డి, కాలనీవాసులు రామిడి నర్సిరెడ్డి, చల్లా సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
బి. కిరణ్‌కుమార్
9912220386